రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**బషీరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త :** బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామంలో శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శివలింగాన్ని దర్శించుకున్నారు. అనంతరం నావంద్గి సంగమేశ్వర ఆలయంలో నీళ్లపల్లికి ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శివలింగాలను దర్శించుకుని ప్రత్యే క పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల నాయకులు జడ్పీటిసి శ్రీని వాస్‌రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాలాల్ నర్సిములు గౌడ్ వికారాబాద్ జిల్లా ప్రెసిడెంట్ మాధవరెడ్డి నాయకులు వెం కటేష్ మహారాజ్ సుధాకర్‌రెడ్డి రాకేష్ మహారాజ్ మాణిక్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకుని జింక మృతి



**ధారూర్,మార్చి 8, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకుని జింక మృతి చెందిన సంఘటన ధారూర్ మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధారూర్ గ్రామ శివారులోని ఒంటిమామిడి చెట్టు సమీపంలో జింక రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. అటుగా వెళ్తున్న వాహన చోదకులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు వచ్చి జింక కళేబరాన్ని పోస్టుమార్టం నిర్వహించి ఉన్నతాధికారులకు ఆదేశాలతో ఖననం చేశారు.

# అభిషేక ప్రియో... నమోః

- ఉదయం నుండే స్వామివారి దర్శనానికి క్యూ
- ఘనంగా స్వామివారి కళ్యాణం
-పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే,జడ్పి చైర్మన్
సోలీస్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత పాల పంపిణీ
పోలీసు కుటుంబాలు అన్ని వివిఐపిలే
లక్ష మంది స్వామివారిని దర్శించుకున్నారు



స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**కీసర,మార్చి8,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 4 గంటల నుండే స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల కోసం ఏర్పాటు చేసిన నాలుగు క్యూ లైన్లు నిండిపోయాయి.స్వామివారిని దర్శించుకోవడానికి ఉచిత దర్శనంకు సుమారు 5 గంటలు పట్టింది. 300,500 టిక్కెట్లు కొనుక్కున్న భక్తులకు సుమారు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది.మహాశివరాత్రి రోజు స్వామివారిని దర్శించుకుంటే చేసిన పాపాలు పోతాయని భక్తుల నమ్మకం. నగరం నలుమూలల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ పరిసన ప్రాంతం అంతా శివనామస్మరణతో మారుమ్రోగింది.మహాశివరాత్రి ఒక్కరోజే స్వామివారిని సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ తెలిపారు.రామలింగేశ్వరస్వామి దేవాలయానికి వచ్చే భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని పెద్ద ఎత్తున క్యూ లైన్లను ఏర్పాటు చేశారు.ఆలయ ఆవరణలో ఉన్న ప్రాకార మండపంలో భక్తులు సామూహిక అభిషేకాలు చేశారు.సాయంత్రం భక్తులు ఒక పొద్దు విడిచి స్వామివారిని దర్శించుకుని జాగారం చేశారు.

### ఘనంగా స్వామివారి కళ్యాణం

ప్రధాన గోపురానికి ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రత్యేకంగా అలకరించిన ముత్యాల పందిరిలో శ్రీ భవానీ దుర్గా సమేత రామలింగేశ్వరస్వామి వారికి వేద పండుతుల మంత్రోచ్ఛరణల మద్య కళ్యాణం గురువారం రాత్రి అశేష భక్తజనుల సమక్షంలో శోభాయమానంగా జరిగింది. గురువారం రాత్రి 8 గంటల సమయంలో కీసరలో స్వామివారిని మేళతాళాలతో వేదపండితులు ఎదుర్కోలు జరిపారు. నందివాహన సేవ ద్వారా కీసరగుట్టకు స్వామివారు చేరుకోగా వేదపండితులు కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జడ్పి చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి,ఎండోమెంట్ కమిషనర్ అనిల్‌కుమార్‌లు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు.

### సోలీస్ ఐకేర్ ఆధ్వర్యంలో పాలు పంపిణీ

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచితంగా లక్ష మంచినీళ్ల ప్యాకెట్లు,70 వేల లీటర్ల పాలను భక్తులకు అందజేశారు.గత 6 సంవత్సరాలుగా భక్తులకు ఉచితంగా పాలను అందజేస్తున్నట్లు చైర్మన్ రాము తెలియజేశారు.అంతకు మందు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉచిత పాల పంపిణీని ప్రారంభించారు.

### హరహర ఇదేం గోస...గుట్టలో భక్తులకు ఇబ్బందులు

మహాశివరాత్రిని పురస్కరించుకుని కీసరగుట్టకు విచ్చేసిన భక్తులకు కష్టాలు తప్పలేదు. విఐపి పాసులు ఉన్న గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక 300,500 టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు సైతం క్యూ లైన్లలోనే గంటల తరబడి ఉండి స్వామివారిని దర్శనం చేసుకోవాల్సి వచ్చింది.ఇది ఇలా ఉంటే పోలీసులు ఉన్నత అధికారుల కుటుంబ సభ్యులకు పోలీసులు తమ వాహనాల్లో నేరుగా గుట్ట పైకి తీసుకువెళ్లి వివిఐపి దర్శనాలు చేయించుకున్నారు.దీంతో విఐపి భక్తులు వివిఐపి భక్తులకు తీవ్ర అంతరాయం కలిగింది.భక్తుల సౌకర్యార్థం పోలీసులు సేవలు అందించాల్సింది పోయి తమ కుటుంబీకులను దర్శనం చేయించుకోవటం కోసమే విధులు నిర్వహిస్తున్నామన్నట్లు వ్యవహరించటంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు.కొన్ని సమయాల్లో వేద పాఠశాల వరకు కారు పాసులు ఉన్నా పోలీసులు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ దగ్గరనే వాహనాలు ఆపారు.దీంతో భక్తులు తమకు కారు పాసు వేద పాఠశాల వరకు ఉన్నా మద్యలోనే ఆపి వేయటం సమంజసం కాదని పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఈ సంఘటన కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురికి ఎదురైంది.



ఆంజనేయ స్వామి వద్ద భక్తుల సందడి



శివలింగాన్ని మొక్కుతున్న చిన్నారులు



వివిఐపి లైన్‌లో బారులు తీరిన భక్తులు



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు



సోలీస్ ఐ కేర్ ఆద్వర్యంలో పాలు పోస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



సిఎం రేవంత్‌రెడ్డి సభ కోసం ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు, అధికారులు

## నేడు కండ్లకోయకు సిఎం రేవంత్‌రెడ్డి రాక

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలోని కండ్లకోయలో స్వయం సహాయక సంఘాల మహిళలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమంలో శనివారం పాల్గొంటున్నందున మేడ్చల్ జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్దం చేసింది. మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలోని కండ్లకోయ గ్రామంలో ఐటి హాబ్ కార్యక్రమంతో ఆ తరువాత డ్వాక్రా మహిళలతో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నందున సభ కోసం ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డిలతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించారు. సిఎం సభ విజయవంతం కోసం సంబంధిత అధికారులకు కలెక్టర్ గౌతమ్ పలు సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,ఆలయాల నిర్మాణాలకు పూర్తి సహకారం అందజేస్తాం

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం మార్చి8,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని నందీశ్వరాలయాన్ని ,ఓంకారేశ్వరాలయం, సిద్ధేశ్వరాలయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివరాత్రి పర్వదినాన ఉపవాసంలో ఉన్న భక్తులందరూ వివిధ గ్రామాల నుండి 1000మందికిపైగా అక్కడ విచ్చేసి ఉపవాసాలను విడిచి మొక్కులు తీర్చుకున్నారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు వివిధ గ్రామ సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు కాంగ్రెస్ శ్రేణులు మండల అధికారులు ఆయన వెంట వచ్చి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నందివనపర్తి నందీశ్వరాలయం ఎంతో ప్రత్యేకత ఉందని ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు.అనంతరం మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...గ్రామంలో గత 30 సంవత్సరాలుగా నందీశ్వర ఆలయ ఉత్సవాలో పాల్గొంటూ అన్నదాన కార్యక్రమం కళ్యాణం కార్యక్రమాలు చేపడుతున్నామని మొక్కిన మొక్కులు తీర్చేవాడు నందీశ్వరుడని ఆయన పేర్కొన్నారు.నందీశ్వరాలయానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి మెరుగైన సేవలు అందించేందుకు కృసి చేయాలని ఎమ్మెల్యేను కోరారు.కార్యక్రమంలో భక్తులు ,గ్రామ మాజీ సర్పంచ్‌లు కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్ రెడ్డి,రాయకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి,కాంగ్రెస్ నాయకులు యాదయ్య గౌడ్,మూడేళ్ల వెంకట్ రెడ్డి,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేర శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,షాహిద్ సాజిద్, శేఖర్, యాదగిరి, శివలింగాచారి పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాత వార్త:** ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీ కారిడార్ పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీ బ్లాక్ నెంబరు 1 లోని ప్లాట్ నెంబరు 12లో హేమంత్ ( 24) భార్య శృతితో పాటు నాలుగు నెలల వయస్సు గల బాబుతో కలిసి నివాసం ఉంటున్నారు. హేమంత్‌ది యాద్రాదీ జిల్లా భువనగిరిలో శివ నగర్ వాసి కాగా గత ఆరు నెలలుగా రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసం ఉంటూ కురగాయాల వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ఉదయం ఇంట్లో నుండి మార్కెట్‌కు వెళ్లుతానని బయలుదేరి వెళ్లి వెంటనే తిరిగి తన గదిలోకి వచ్చి తలుపులు వేసుకుని లోపలి నుండి గడీయ వేసుకుని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో మెడకు ఉరివేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గదిలోకి వెళ్లిన భర్త హేమంత్ ఎంతకు తలుపు తీయకపోవడంతో బాధితుడి భార్య శృతి ఇంటి ప్రక్కల వాళ్లను పిలిచి తలుపు తెరిచిచూడగా ఆపస్మారక స్థితికి చేరుకున్న బాధితుడ్ని చిక్సిత్త నిమిత్తం ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ దవాఖానాకు తరలించగా డ్యూటీ డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా మృతుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి రానివ్వం

### నీవు మళ్ళీ పాలు అమ్ముకోవాల్సిందే.. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

**మేడ్చల్, మార్చి 8. ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం కాదు కదా అతనిని తిరిగి పాలమ్ముకునేలా చేస్తామని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి రాక సందర్భంగా గుండ్లపోచంపల్లిలో ఏర్పాటు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్‌లో మల్లారెడ్డి చేరనున్నాడనే వార్తకు సంబందించి విలేకరులు మైనంపల్లిని వివరణ కోరగా దీనికి ఆయన ఘాటుగా స్పందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని మల్లారెడ్డి ఎన్నో కబ్జాలకు పాల్పపడ్డాడని, అంతే కాకుండా తమ నాయకున్ని అవమాన పర్చాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆయన మేడ్చల్ జిల్లాలో లెక్కలేనన్ని భూముల్ని పేదల వద్ద నుండి లాక్కుని కబ్జా చేశాడని, తన వద్ద డబ్బు ఉందికదా ఏమైనా చేయవచ్చనే దీమాలో విచ్చలవిడిగా ప్రవర్తించాడని అన్నాడు. ఇటీవల అక్రమంగా భవణాలు కలిగి ఉన్న మల్లారెడ్డి అల్లుడు రాజశేఖర్‌రెడ్డి ఆస్తులను జిల్లా కలెక్టర్ కూల్చివేస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేసిందని మాట్లాడటం విచిత్రమని అన్నాడు. 2011 లోనే ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు రాజశేఖర్‌రెడ్డి నిబంధనలకు విరుద్దంగా బఫర్‌జోన్‌లోని 8 ఎకరాల స్థలంలో కళాశాల భవణాలు నిర్మించాడని ఆరోపిస్తూ అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిజెపి రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, పలువురు సిపిఐ నాయకులు, తమ కాంగ్రెస్ నేత కొలను హన్మంత్‌రెడ్డి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండ కోర్టులో ఫిల్ కూడ వేశారని చెబుతూ అప్పటి పత్రాలను విలేకరులకు చూపించారు. కాగా మల్లారెడ్డి 2014లో ఎంపీ అయిన తర్వాత ఈ ఫిర్యాదులన్నింటిని బయటకు పొక్కకుండా కాపాడాడని, ప్రస్తుతం కోర్టు కమిషన్ ద్వారా ఆదేశాలు వస్తే అధికారులు భవణాలు కూల్చారు ఇందులో తమ కాంగ్రెస్ ప్రభుత్వం కాని, సీఎం రేవంత్‌రెడ్డి కాని, పార్టీ నాయకుల ప్రమేయమేమి లేదని తెలుసుకోవాలన్నారు. అప్పట్లో ఫిర్యాదు చేసిన శంభీపూర్ రాజు ప్రస్తుతం కాంగ్రెస్ కక్షసాధింపు చర్య అని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచ్‌పల్లి ప్రాంతాల్లో రూ. 25 వేల కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని ఇప్పుడు తాము వెలికి తీస్తామన్నారు. మల్లారెడ్డి తన కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తాడని, ఆయన కబ్జాకోరు కుంభకోనాలన్నింటిని వెలికి తీస్తామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చొరవతో గుండ్లపోచంపల్లి ప్రాంతంలో ప్రైవేట్ యూనివర్శిటిని ఏర్పాటు చేసుకుని పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఉచిత వైద్యం పేరుతో ఆయన ఎవరికి కూడ ఉచిత వైద్యం చేయలేదని, అందరి వద్ద అందిన కాడికి దోచుకున్నాడని ఆరోపించారు. పేద విద్యార్థులకు ఫీజు విషయంలో ఎవరైన బిఆర్ఎస్ నాయకులు రెకమెండ్ చేస్తే తాను అధిష్టానానికి ఎప్పటికప్పుడు కోట్లాది రూపాయలు దారాదత్తం చేస్తున్నానని, ఎవరికి కూడ ఫీజు తగ్గింపు చేసేది లేదని నిర్మోహమాటంగా చెప్పే దగాకోరు నాయకుడు మల్లారెడ్డి అన్నారు. రాజశేఖర్‌రెడ్డి భవణాలను కాపాడుకోవడానికి కోర్టును ఆశ్రహించాడని, కానీ ఏ కోర్టు కూడ అతనికి ఎక్కువ సమయం ఇవ్వదని త్వరలోనే అతని భవణాలను కూల్చేది ఖాయమని, తాను దగ్గరుండి అధికారులతో కూల్చేలా చూస్తానని చెప్పారు. మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటే ముందుగా తన కబ్జా భూములను ప్రభుత్వ స్థలాలను పేదలకు అప్పగిస్తే అప్పుడు అతని పార్టీలోకి తీసుకోవాలా వద్దా అని అలోచన చేస్తామని మైనంపల్లితో పాటు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజవర్గ పార్టీ ఇంచార్జ వజ్రేష్ యాదవ్‌లు అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

## వైభవంగా రామేశ్వర బ్రహ్మోత్సవాలు

### - రామలింగేశ్వరుడిని దర్శించుకున్న ప్రముఖులు

**షాద్‌నగర్, మార్చి 8, (ప్రభాతవార్త) :** కోరిన కోర్కెలు తీర్చే శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నారు. ఫరూఖ్‌నగర్ మండలం రామేశ్వర గ్రామంలో కొలువైన శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. మహాశివరాత్రి పర్వాదినోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నాలుగు గంటల నుంచి మ హాదేవుడికి అభిషేకాలు, పూజ కార్యక్రమాలు ప్రారంభవం కావడంతో షాద్‌నగర్ నియోజ కవర్గ వ్యాప్తంగా భక్తజనం పోటెత్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్‌లింగం ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక నిఘా పెట్టా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సుమారు 10 మంది పోలీసు లతో ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తు న్నారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఆపద సమయంలో అత్యవసర చికిత్సలు అందించడానికి బూర్గుల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న బీజేపీ జాతీయ నాయకురాలు డి.కె.అరుణ

### ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు



ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దంపతులు

శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని రామలింగేశ్వర స్వామికి ఉదయం నుం చి పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే స్థానిక మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అదేవిధంగా బీజేపీ జాతీయ నాయకురాలు డి.కె.అరుణ, స్థానిక నాయకుడు అందెబాబయ్య తదితర బీజేపీ నాయకులు ఆలయంలో పూజలు చేసి అర్చకుల ఆశీసులు స్వీకరించారు. అనంతరం షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ దంపతులు సహితం ఆలయంలో మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

## సృష్టికి మూలం మహిళ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తూర్ పురపాలికలో నాని మహిళా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు వేదవతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని కేక్‌కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ శక్తి చాలా బలమైనందని, స్త్రీలేని సమాజాన్ని మనం ఊహించలేమన్నారు. నాని మహిళా స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు ఎన్నో సేవలు అందజేస్తున్న వేదవతికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. వేదవతి చేస్తున్న సేవలు ఇదోదికం అని వారిని ఆదర్శంగా తీసుకుని మహిళలందరూ కూడా సేవారంగంలో ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ మ్యాదరి సత్తమ్మ, మాజీ సర్పంచ్ జగన్, డీలర్ టి.రమేష్, రాంరెడ్డి, సత్తయ్య, చిలకమరి నరసింహ, మ్యాదరి శ్రీను, నవీన్‌చారి, తేజేశ్వర్, కృష్ణ, తీగాపూర్ ఆంజనేయులు, ఎస్‌బిపల్లి సురేష్ ఉన్నారు.

## అయోధ్య రామమందిర కళ ఉత్సవాలకు చిట్లపల్లి వాసికి అవకాశం

**కొడంగల్,మార్చి 8ప్రభాతవార్త** అయోధ్యలో ఈనెల 18,19,20 తేదిల్లో మూడు రోజుల పాటు జరిగే శ్రీబలరామ కళా మహోత్సవ కార్యక్రమానికి కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన జానపద కళాకారుడు ఆర్.ప్రకాష్‌కు ఉత్తరప్రదేశ్ మినిస్ట్రీ కల్చరల్ డిపార్ట్మంట్ నుంచి ఆహ్వానం అందినట్లు ఆయన తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర సాం స్రృతిక శాఖ వారి అద్వర్యంలో నుంచి ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా కల్చరల్ టీంలీడర్‌గా ఎంపిక చేశారని ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శ్రీరామ మందిర మహోత్సవంలో పాల్గొనడం పూర్వ జన్మ సకృతమని, తనకు అవశాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి ఆయనధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో18 రాష్ట్రాల కళాకాదరులు పాల్గొంటా రని, తెలంగాణా రాష్ట్రం నుంచి అయోద్యలో జరిగే కార్యక్రమానికి ప్రకాష్ బృంధం మొత్తం 15 మంది సభ్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నేతలు

**మేడ్చల్, మార్చి 8. ప్రభాతవార్త :** మేడ్చల్ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో నిర్వహించే సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావులు కోరారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 44వ జాతీయ రహదారి పక్కన గల స్థలంలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సమాయత్త సభను నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన అనంతరం జిల్లాలోనె నేడు మేడ్చల్ నియోజకవర్గంలో చేపడుతున్న బారీ భహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి రానున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా మద్దతు ఉందని, ప్రజా పాలన కొనసాగుతున్నదని అన్నారు. దొంగచాటున కాంగ్రెస్‌లోకి రావడానికి భూకబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని, కబ్జాకోరు మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి రానిచ్చేది లేదని, అధిష్టానం కూడ అతనిని పార్టీలోని అనుమతించదని వారు తెలిపారు. బిచ్చమెత్తుకున్నట్లు తెల్లవారకముందే గడప ముందు నిలబడి పార్టీలో చేర్చుకోవాలని అడుగటం సిగ్గుచేటన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి చింతపడ కుండా ఉండాలని, అందరి అంగీకారంతోనె చేరికలు ఉంటాయన్నారు. నేడు జరిగే సభకు 50 వేల మందిని తరలించే ఏర్పాట్లు చేశామని, ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేసే విదంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలను హన్మంత్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, బండి రమేష్, భూపతి నర్సారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, శ్రీరంగం, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కోమలత, సరిత, కౌషిక్ యాదవ్, పి. లక్ష్మణ్, బాబు, సల్ల వెంకటేష్, అశోక్ గౌడ్, రవీందర్‌గౌడ్, సాలమ్, జనార్ధన్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

### -క్రిమినల్ కార్యకలాపాల్లో ఉండవద్దు: సీఐ

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** క్రిమినల్ కార్యకలాపాల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు హెచ్చరించారు. ఘట్‌కేసర్ పట్టణంలో ముగ్గురు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో పలు నేరాల్లో నిందితులుగా నిర్ధారణై రౌడీషీటర్లుగా నమోదైన రాజబోయిన యాదగిరియాదవ్, కూండ్ల మధుగౌడ్, ఫయిమ్‌ల ఇళ్లకు వెళ్లి సీఐ సైదులు, ఎస్ఐ అశోక్‌లు పలు విషయాలను తెలియపరిచారు. రౌటీషీటర్ల ప్రస్తుత జీవనం విధానం ఉలా ఉందని ఏలాంటి వ్యాపారాలు చేస్తున్నారని వారు ఆరా తీశారు. నేరాలు, కేసులు, శిక్షలపై కౌన్సిలింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. గతంలో చేసిన నేరాలతో రౌడీషీటర్లకు నమోదు చేశారని ఇకమీదట ఏలాంటి క్రిమినల్ కార్యకలాపాల్లో పాల్గొనవద్దని వారికి స్పష్టం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**షాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలను కేక్‌కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.... నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో విజయం సాధించి ప్రతిభను చాటుతున్నారన్నారు. ప్రతి మహిళ చదువుకోవాలి, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, ఇల్లాలు చదువుకుంటే ఆ ఇల్లు అభివృద్ది చెందుతుందన్నారు. కుటుంబ నిర్మాణంలో, సమాజంలో, దేశాభివృద్దిలో మహిళల పాత్ర కీలకమన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని శ్రీమల్లికార్జునస్వామికి పూజలు చేస్తున్న భక్తులు (లింగాలకుంటలో అభిషేకం)



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు



శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

# భక్తిశ్రద్ధతో మహాశివరాత్రి

## శివనామస్మరణతో పోటెత్తిన ఆలయాలు

**కొత్తూర్, మార్చి 8, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కొత్తూర్ పురపాలకలో శివనగర్ కాలనీలో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో జాండగూఎడం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కాశీ విశ్వేశ్వర ఆలయంలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇట్టి అభిషేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి శివపార్వతుల కల్యాణ ం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు మహాశివరాత్రి పర్వదినం అన్నారు. ప్రతి సంవత్సరం మాఘ బహుళ చతుర్దశి నాడు మహాశివరాత్రిని అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకుంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో జె.వేణుగోపాల్‌గౌడ్, గోవర్ధన్ గౌడ్, సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్, డీలర్ టి.రమేష్, రాం రెడ్డి, సత్తయ్య, చిలకమరి నర్సింహా, మ్యాదరి శ్రీను, నవీన్‌చారి, తేజేశ్వర్, కొమ్ము కృష్ణ, తీగపూర్ ఆంజనేయులు, ఎస్‌బిపల్లి సురేష్, గ్రామ పెద్దలు, భక్తులు ఉన్నారు.

### ఘట్‌కేసర్‌లో ..

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహశివరాత్రి వేడుకలు ఘట్‌కేసర్ మండలంలో వైభవంగా జరిగాయి. శుక్రవారం ఉదయం నుంచే శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీలు భక్తులకు తగిన ఏర్పాట్లు చేశాయి. మహశివరాత్రి పర్వదినాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్, మండల ప్రజలు భక్తి శద్దలతో జరుపుకున్నారు. మండలంలోని పలు శివాలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు శివాలయాలకు భక్తులు పోటెత్తారు. పలు దేవాలయాల్లో భక్తులు సాయంత్రం ధైవదర్శనం చేసుకొని ఉపవాసదీక్షలను విరమించారు. ఘట్‌కేసర్‌లోని హరిహర భవానిక్షేత్రం, లింగాలకుంటలోని స్వయంభూ శ్రీనాగలింగేశ్వరస్వామి, శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరా ంజనేయ-మల్లికార్జునస్వామి, ఎన్ఎఫ్‌సినగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరీ సమేతవిశ్వేశ్వరగిరి క్షేత్రం, ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికామల్లికార్జునస్వామి దేవస్థానం, శివాలయం, కొండాపూర్‌లోని శివాలయం, వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ శివాలయం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో శివరాత్రి సందర్భంగా అర్చనలు,



మేడ్చల్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అంకుశాపూర్‌లో మహాశివరాత్రి పర్వదీనం సందర్భంగా శ్రీ శివ పంచాయతన స్పటిక లింగేశ్వరాలయంలో భక్తులు పూజలు చేస్తున్న దృశ్యం

అభిషేకాలు నిర్వహించారు. శివారెడ్డిగూడలోని ప్రసన్నవీరాంజనేయమల్లికార్జునస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి ఆధ్వర్యంలో అర్ధరాత్రి 12 గంటలకు అర్చకులు లింగోధ్భవకాల రుద్రాభిషేకం చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని విశ్వేగిరిక్షేత్రంలో ఉదయం నుంచి రాత్రి వరకు రుద్రాభిషేకాలు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, రాత్రి మహాన్యాసపూర్వక ఏకదశ రుద్రాబిషేకం జరిపారు. ఎదులాబాద్‌లోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు. భ్రమరాంబికా మల్లికార్జునస్వామి కళ్యాణం, ప్రస్తాయము కొట్నము, భద్రకాళీ వీర భద్రస్వామి పూజ, రుద్రాభిషేకం, అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం 1 గంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన ట్లు ధర్మకర్తలు తెలిపారు. కీసరగుట్ట శ్రీరామ లింగేశ్వరస్వామి దర్శనానికి మండలం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివెళ్లారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీశైలం, హనుమకొండ జిల్లా ఐనవోలు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో శ్రీమల్లికార్జునస్వామి దర్శనం కోసం భక్తులు వెళ్లారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

### కడ్తాల్‌లో..

**కడ్తాల్, మార్చి 08 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవత శివాలయం, రామాలయ, దేవస్థానంలో శ్రీ కాశి విశ్వనాథస్వామి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణ, రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టు ఛైర్మన్ శిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత, ఎంపిపి కమ్లి మొత్యానాయక్, ఈఓ స్నేహలత, తహసిల్దార్ జ్యోతి, పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, ట్రస్టు సభ్యులు ఆర్‌పి. భాస్కర్, రాహుల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాట నరసింహ, బిక్యానాయక్, చేగూరి వెంకటేష్, బిచ్చనాయక్, జోహార్‌లాల్ నాయక్, ఆలయ అర్చకులు మదరాం యాదగిరి, మురళీధర్ శర్మ, భానుప్రకాష్, ఆలయ ఉద్యోగులు చంద్రయ్య, నాగేందర్, అమూల్య, సంతు, వెంకటరమణ, రామ్, కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

### శివనామస్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

**కొడంగల్, మార్చి 8ప్రభాతవార్త** శివ శంభోశంకర ..హర హర అంటు శివనామ స్మరణతో శైవక్షేత్రాలు మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని గాడిబాయి శివాలయ, మహదేవుని ఆలయాలతో పాటు మండల పరిధిలోని లొంక బసవణ్ణ, యాకంబ్రీ తదితర శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి ఉపవాస దీక్షలతో మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాలకు తరలివెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే పళ్ళు తదితర వాటితో శివుడికి సమర్పించి అల్పహారంతో ఉపవాస దీక్షలను కొనసాగించారు. ఈ సందర్భంగా గాడిబాయి శివాలయం, మహదేవుని ఆలయాల్లో ఉదయం నుంచే అర్చకులు కిట్టుస్వామి, గడ్డం చంద్రశేఖర్ తదితర అద్వర్యంలో శివుడికి క్షీరాభిషేకం, గంగాస్నాం, మహ మంగళ హారతి పత్రితో పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవుని ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కుటుంబ సభ్యులు శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. శివరాత్రి సందర్భంగా శివాలయాలను రంగురంగు దీపాలతో అలంకరించగా రాత్రి వేళ భజన



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



శివపార్వతుల కళ్యాణంలో పాల్గోన్న భక్తులు.

కార్యక్రమాలు చేపట్టారు. మహ శివరాత్రి ప్రత్యేక పూజల్లో కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

### యానగుందికి పోటేత్తిన భక్తులు

మహశివరాత్రి సందర్భంగా మాతా మాణీకేశ్వరీ కొండపై భక్తులు సుదూర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలిరావడంతో యానగుంది భక్తులతో కిటకిటలాడింది. కొడంగల్ నియోజకవర్గం నలుమాలల నుంచే కాక వరంగల్, హైద్రాబాద్, అదిలాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### ఘనంగా మహా శివరాత్రి

**మేడ్చల్, మార్చి 8. ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని మేడ్చల్ మండలంలో ప్రజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శివరాత్రి ఉపవాస దీక్ష తీసుకుని ఉదయమే ప్రజలు శివాలయాలు, స్థానిక దేవాలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, కేఎల్ఆర్ వెంచర్‌లోని శివాలయం, గుండ్లపోచంపల్లి, రావల్‌కోల్, సోమారం, ఎల్లంపేట్, అత్వెల్లి, మునీరాబాద్ తదితర గ్రామాల ఆలయాల్లో భక్తులు పూజలు జరిపారు. పురాతనమైన మేడ్చల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున వెళ్లి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాధాకృష్ణ ఆలయంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శైలజ ఆలయంలో పూజలు చేశారు.

### శివాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

**తాండూరు, మార్చి 8, ప్రభాతవార్త:** తాండూరులో మహాశివరాత్రి వేడుకలను ప్రజలు వైభవోపేతంగా జరుపుకొన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు ఉదయం నుంచే శివాలయాలను దర్శించుకుని ఉపవాస దీక్షలు చేపట్టారు. దీంతో పట్టణంలోని శైవక్షేత్రాలు భక్త జనంతో పోటెత్తాయి. భక్తులు శివాలయాలను దర్శించుకుని శివలింగాలకు రుద్రాభిషేకాలు, క్షీరాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అన్ని ఆలయాల్లో భక్తులు కుటుంబ సమేతంగా కలిసి రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరు మండలం అంతారం తాండాలో వెలసిన భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా పలువురు ప్రముఖులు, నేతలు శివాలయాలను దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గోన్నారు. భక్తులు కూడ పెద్ద సంఖ్యలో పాల్గోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం ప్రాంగణాలు కిక్కిరిసి పోయాయి. ఆలయాల్లో భక్తులు స్మరించిన శివనామంతో హోరెత్తాయి. ఓంకార నాదాలతో దేవాలయాలు పులకరించిపోయాయి. శివరాత్రి ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు సాయంత్రం దేవాలయాల వద్ద పండ్లు, పాలు తీసుకుని దీక్షలు విరమించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా దేవాలయాల్లో ఆలయ కమిటీ ఆద్వర్యంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. దేవాలయాలకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. మరోవైపు పోలీసు అధికారులు కూడ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాయాల వద్ద సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు.



ఆర్కపల్లిలో అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

### హరహర మహాదేవా..శంభో శంకర..

**మాడ్గుల, మార్చి08, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని ప్రతి శివాలయాలలో శివనామ స్మరాలతో మారుమోగాయి. మండలంలోని కొల్కులపల్లి రామలింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆర్కపల్లిలో కాశీవిశ్వేశ్వరవీరంజనేయ ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 లీటర్ల ఆవు పాలతో అభిషేకం నిర్వహించారు. హోమం నిర్వహించి అనంతరం ఉపవాసం ఉన్న భక్తులకు ఉపవాస విరమణ కోసం పండ్లు పంపిణీ నిర్వహించారు. పంచ అమృతాలు పంపిణీ చేశారు. రాత్రి కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. అవురుపల్లి, నల్లవారిపల్లి సమీసంలోని నాగుల గుట్టలో నిర్వహించిన భ్రమరాంబికమల్లికార్జున స్వామి కళ్యాణోత్సంలో మాడ్గుల ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి, సుద్దపల్లి మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు. వారిని ఆలయ కమిటీ నిర్వకులు మారుపాకుల దేవుని రాములు, వెంకటయ్యలు శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కొల్కులపల్లి ఎంపీటీసీ సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, ఆర్కపల్లి ఆలయ కమిటీ సభ్యులు ఆకుతోట నర్సింహగుప్త, రవిందర్‌రావు, దండు శ్రీనివాస్‌గౌడ్, ఏర్పుల తిర్పతయ్య, దండు తిర్పతయ్యగౌడ్ అకుతోట జగన్‌మోహన్ గుప్త, అలంపల్లి వెంకటేశ్వర్లుగుప్త, సిర్సవాడ చంద్రశేకర్ ప్రజాపతి, దండు సురేష్‌గౌడ్, జంగయ్యగుప్త, వెంకటయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు

### పూడూరులో..

**పూడూరు, మార్చి 8, ప్రభాతవార్త :** మహా శివరాత్రి (పండగ) పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పూడూరు మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన శివాలయాలు శివనామ స్మరణలో మార్మోగాయి. పవిత్రంగా భావించే (దేవదేవుడు)శివుడి ఒక్కపొద్దుకోసం భక్తులు ఉదయాన్నేలేచి ఇళ్లను శుభ్రపరుచుకొని, స్నానాలు ఆచరించి ఉపవాసదీక్షలు చేపట్టారు. లింగ స్వరూపుడికి అభిషేకాలు పూజలు చేసేందుకు భక్తులుభారులు తీరారు. పూడూరు దామగుండంలో వెసిన శ్రీ రామ లింగేశ్వరాలయంలో పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంకల్ వీరబద్రే శ్వరాలయం, కడ్మూరు శివాలయాల్లో భక్తులు సందడిగా కనిపించారు. అంగడిచిట్టంపల్లి, చెన్‌గోముల్, సోమన్‌గుర్తి, మంచన్‌పల్లి, ఎన్కెపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది. మండలం పరిధిలోని రాకంచెర్ల శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం, పెద్ద ఉమ్మెంతాల్ శ్రీ తిరుమలనాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన ఆలయాలకు వెళ్లిన భక్తులు అర్ధకర్జూర పండు, కొబ్బరి తీర్థాలను సేవించి ఉపవాస ధీక్షలను విరమించారు. రాత్రి సమయంలో జాగరణకోసం ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా శివరాత్రి పండగ సందర్భంగా మండలం పరిధిలోని మన్నెగూడ, చెన్‌గోములు, పూడూరు, కంకల్ తదితర గ్రామాల్లో భారీగా పండ్ల దుకాణాలు వెలిసాయి. పండ్లకు ఎనలేని గిరాకీ ఉన్నందున విక్రయ దారులు సాధారణ రోజుల్లోకంటే పండ్ల ధరలను అమాంతం పెంచేశారు.

### పోచారం మున్సిపల్‌తో పాటు ఘట్‌కేసర్ మండలంలోని గ్రామాల్లో ..

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌తో పాటు ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లోని శివాలయాలు భక్తుల రద్దీతో శివ నామ సర్మణతో మ్రారుమ్రోగాయి. మహా శివరాత్రి పర్వదీనం పురస్కరించుకుని శుక్రవారం భక్తుల తాకిడితో పోచారం లోని శ్రీ స్పటిక లింగేశ్వరాలయం, నారపల్లిలోని శివాలయం, అంకుశాపూర్‌లోని శ్రీ శివ పంచాయతన శ్రీ స్పటికలింగేశ్వరాలయం, శ్రీ భవానీ శంకర స్వామి దేవాలయం, ప్రతాప సింగారంలోని శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం కొర్రెముల, అవుశాపూర్ గ్రామాల్లోని శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షల్లో ఉన్న భక్తులు స్థానిక శివాలయాలను సందర్శించి పూజలు చేశారు. ఆయా శివాలయాలను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు సందర్శించి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

### శివనామ స్మరణతో మారుమ్రోగిన శివలాయాలు

**కొందుర్గు, మార్చి 8, (ప్రభాతవార్త) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివలాయాలు భక్తులు శివనామ



పూడూరు మండల కేంద్రంలోని దామగుండం రామలింగేశ్వారాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి దంపతులు

స్మరణతో మారుమ్రోగాయి. శుక్రవారం తెల్లవారుజామున కొందుర్గులోని ఉమమహేశ్వర దేవాలయయం, పంచలింగేశ్వర ఆలయం, శ్రీ రామ శివమారుతి ఆలయం, వెంకిర్యాలలోని శివాలయంలకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు సాయంత్రం ఓం నమో శివాయ నమస్మరణ చేస్తూ దీక్ష విరమించారు. పండుగను పురస్కరించుకొని ఆలయాలను, పచ్చని తోరణాలతో రంగురంగుల విదునయత్ ద్వీపాలతో ఆలంకరించారు. ఇంకా అనేక మంది భక్తులు రామేశ్వరం, శ్రీశైలం, ఆలంపూర్ జోగులంబ దేవాలయాలకు వెళ్లారు. సాయంత్రం అన్ని దేవాలయకు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలో పంపడ్ల దుకాణాలు ఆరిగా ఏర్పాటు చేశారు. శివాలయాల్లో పూజారులు రాజేశ్వర స్వామి, బుచ్చిలింగం స్వాములు పూజలు నిర్వహించగా ప్రజాప్రతినిధులు భక్తులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవంలో మహిళలు

### బొంరాస్‌పేట్‌లో..

**బొంరాస్‌పేట్, మార్చి8, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల్లో శివాలయాలు శివనా మస్మరణంతో మారుమోగాయి భక్తులు ఉపవాసంతో భారీ ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం చేసి సాయంత్రం సమయంలో శివాలయాలకు వెళ్ళి పూలు, పండ్లు, పాలను నైవేద్యం సమార్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. దుద్యాల్ మండలం పోల్లేపల్లి గ్రామంలోగ్రామప్రజలు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

### శంకర్‌పల్లిలో..

**శంకర్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం జరిగింది. మహాశివరాత్రి పర్వదినాన శుక్రవారం కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల విగ్రహాల ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శంకర్‌పల్లి పట్టణం నుంచే కాకుండా సమీపంలోని గ్రామాల నుంచి సైతం శివపార్వతుల కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



మండల కార్యాలయంలో మహిళా అధికారులు, సిబ్బందిని సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి: ఎంపిపి

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు, ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకమని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంపిడిఓ గీతారెడ్డితో పాటు సిబ్బందిని ఎంపిపి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలంతా చట్టాలు, నేరాలపై అవగాహన కల్గిఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా లోకం శక్తికి ప్రతీకగా సాధికారత దిశగా నడిపించడం కోసం నిర్వహించే పండుగనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆయన పేర్కొన్నారు. అనేక మంది మహిళలు పలు రంగాల్లో విశేషమైన ప్రగతి సాధించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, కొర్రెముల గ్రామ కార్యదర్శి కవితయాదవ్, కీసరగుట్ట మాజీ డైరక్టర్ తరిణె మహేంద్రాచారీ, సిబ్బంది సబిత, ఉమ, సత్యవతి, అర్పిత, అంజలి, లక్ష్మమ్మ, రాములమ్మ, సీనియర్ సహయకులు కుమార్, దినేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలే ఈ సృష్టికి మూలం



దమ్మాయిగూడలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో కౌన్సిలర్ వెంకటరమణ

**కీసర,మార్చి8,ప్రభాతవార్త:** మహిళలే ఈ సృష్టికి మూలం అని దమ్మాయిగూడ మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని భవాని ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆకాశంలో సగం, అవనిలో సగం అంటారన్నారు. ఎందరో వనితల కష్టానికి గుర్తింపే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల ఉన్న వివక్షను బద్దలు కొట్టడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మహిళా టీం సభ్యులు సుజాత, సరిత, సంధ్య, శిరీష, జయమని, లక్ష్మి, శ్రీ వాణి, షాహిణ్ తదితరులు పాలొన్నారు.

## పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులకు భూమిపూజ

**పిరమిడ్ ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటిసి దశరథ్‌నాయక్**



**కడ్తాల్,మార్చి 08 ప్రభాతవార్త :** మహా శివరాత్రి మహిళల దినోత్సవం సందర్భంగా మండలంలోని మహేశ్వరం మహాధ్యాన పిరమిడ్‌లో పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులను ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డితో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధ్యానానికి మారుపేరు ప్రతీజీ అని ఈరోజు ఆయన మన మధ్యన లేకపోవడం బాధా కరమని అన్నారు. కానీ ధ్యానం ఉన్నంత వరకు పత్రీజీ మనతోనే ఉంటారని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, ట్రస్టు సభ్యులు పత్రీజీ కూతురు పారిమిత సాంబశివరావు, దామోదర్‌రెడ్డి, శ్రీరామ్ గోపాల్, చంద్రశేఖర్, రాంబాబు, నీరజారెడ్డి, లక్ష్మి, మాధవి, రమేష్ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సభకు పెద్దసంఖ్యలో తరలివెళ్లాలి



శివారెడ్డిగూడలో జరిగిన సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** శనివారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగసభకు పెద్దఎత్తున తరలిరావాలని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ పిలుపునిచ్చారు. ఘ ట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ ఫంక్షన్‌హాలులో శుక్రవా రం జరిగిన సమావేశంలో సీఎం పర్యటన, పార్లమెంట్ సమావేశంపై చర్చించి జనసమీకరణ ఏరా ్పట్లు చేయాలని నిర్ణయించారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మేడ్చల్ కండ్లకోయలో ఐటీపార్కుకు శంకుస్థాపన చేసిన అనంతరం గుండ్లపోచంపల్లిలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియో జకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొ ంటారని నాయకులు అందరూ హజరు కావాలని ఆయన కోరారు. మేడ్చల్‌లో జరిగే సీఎం సభకు తరలివెళ్లేందుకు శనివారం ఉదయం ఘట్‌కేసర్ నుంచి వాహ నాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ వర్కి ంగ్ ప్రెసిడెంట్లు చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, బొక్క సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కొరుబోతు నాగరాజు, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు కొంతం రాంరెడ్డి, అబ్రహంరాజు, విబి.వెంకట నారాయణ, మామిండ్ల చిత్తారియాదవ్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ ప్రధానకార్యదర్శి కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, మేడ్చల్ ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు చందుపట్ల సాయి చరణ్‌రెడ్డిలతో పాటు అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముప్పారంలో ఘనంగా మహిళా దినోత్సవం

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని ముప్పారం గ్రామంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగన్‌వాడి కేంద్రం లో టీచర్ రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థుల మదర్స్ కమిటీ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. మదర్స్ కమిటి సభ్యులు చంద్రమ్మ, దుర్గమ్మ, సవిత, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ప్రభావతి

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**నవాబుపేట, మార్చి 08 ప్రభాతవార్త :** మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్న రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగాలని కాంగ్రెస్‌పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దివిటి ప్రభావతి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో సిహితం ముందుకు రావాలని అందుకు స్వీర్గీయ ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య చిట్టిగిద్ద ఎంపిటిసి ఎక్కబాల్ అధికార ప్రతినిధి సామ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళా కాన్నిస్టేబుల్‌ను సన్మానిస్తున్న సీఐ ఆంజనేయులు

## కన్నుల పండువగా కాకునూరులో మహాశివరాత్రి ఉత్సవాలు



**కేశంపేట, మార్చి 8 ప్రభాతవార్త :** కొలిచే భక్తులకు కొంగుబంగారమై విరసిల్లుతున్న మహిమాన్వితమైన మహా లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినాన ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ సిబ్బంది ఘనంగా ఏర్పాటు చేశారు. తెలవారుజామున నాలుగు గంటల నుంచి అభిషేకాలు పూజాది కార్యక్రమాలు ప్రారంభమైయాయి.

## అనాధ పిల్లలకు అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

**కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టమీద శ్రీను**



**మొయినాబాద్, మార్చి 8 ప్రభాతవార్త :** అనాధాశ్రమంలో నివసిస్తున్న చిన్న పెద్ద అనే తేడాలేని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకుడు కట్టమీది శ్రీను తెలిపారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కట్టమీద శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్మదిన వేడుకల కోసం వేలు, లక్షల రూపాయాలు వృధాగా దావత్‌లు పేరుతో ఖర్చు పెడతారని అదే అనాధ శ్రామానికి ఆ డబ్బును ఇస్తే ఎంతో మంది ఆకలి తిరుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని అన్నదానం ఏర్పాటు చేసివారి మధ్యవేడుకల్లో భాగంగా ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు బిస్కెట్లు కూడా అందజేశారు. రాష్ట్రంలో ఎన్నో అనాధాశ్రమాలు ఉన్నాయని అందులో నివసిస్తున్న పిల్లలకు అండగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తులో కూడా అనాధ శ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆరాధన చిల్డ్రన్ హోమ్‌లో 50 మంది విద్యార్థులు 15 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిపి కమ్లిమొత్యనాయక్‌కు ఘనంగా సన్మానం

**కడ్తాల్,మార్చి 08 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మహిళా దినోత్స వం సందర్భంగా కడ్తాల్ తహసిల్దార్ ముంతాజ్‌బేగం, ఎంపిపి కమ్లి మొత్యనాయక్‌ను టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మా నం చేసి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి అధికార ప్రతినిధి ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, డిసిసి ప్రధా న కార్యదర్శి బిక్యనాయక్, కడ్తాల్ మండల అధ్యక్షులు బిచ్యనాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో కిక్కిరిసిన వెండికొండ సిద్దేశ్వరాలయం

**స్వామివారిని దర్శించుకున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**శంషాబాద్, మార్చి 8 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శంషాబాద్‌లోని శ్రీ వెండికొండ సిద్దేశ్వరాలయం భక్తులతో కిక్కిరిసింది. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు స్వామివారి ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. శంషాబాద్ పట్టణ మండంతోపాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని ఉపవాస దీక్షలు విరమించారు. ఈ పూజాకార్యక్రమాల్లో బిజెపి నాయకుడు చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వెండికొండ సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్నారు. బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమరాజు యాదవ్ శంషాబాద్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవేందర్ ఉపాధ్యక్షుడు మునగాల రాజిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అశోక్ సురేందర్ సిద్దులు తదితరులు ఉన్నారు. శంషాబాద్ ఆర్‌జిఐఏ ఇన్‌స్పెక్టర్ బాలరాజు ఎస్సై రామచందర్ తదితరులు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తలకొండపల్లి మండలంలో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు



మల్లప్పగుట్టలో జరిగిన కళ్యాణానికి దంపతులతో హాజరైన ఎమ్మెల్యే దంపతులు , ఫుడ్ కమిషన్‌చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



వెల్జాల్‌లో మాజీ ఎంపిపి సిల్ శ్రీనివాస్‌యాదవ్





కట్టుఇప్పలపల్లిలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**షాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :**

శివనామస్మరణతో శివాలయాలు మారో ్మగాయి. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల పరిధిలోని ముద్దెంగూడ గ్రామ శివారులోని శివలింగం, మల్లారెడ్డిగూడలోని శ్రీమల్లికార్జున స్వామి శివాలయం, కొమరబండలోని శ్రీబుగ్గరామేశ్వర స్వామి ఆలయం, షాబాద్‌లోని శివాలయం, సాయిరెడ్డిగూడలోని శ్రీమల్లన్న స్వామి, తిమ్మరెడ్డిగూడ, సర్దార్‌నగర్, మన్మర్రి, హైతాబాద్ గ్రామాల్లోని శివాలయాలు, నాగర్‌గూడలోని శ్రీకృష్ణ దేవాలయం శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయాలను విద్యుత్ దీపాలతో, రంగురంగు పూలతో, మామిడితోరణాలతో నిర్వాహకులు అలంకరించారు. ఈకార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

## స్థలాల అక్రమ విక్రయాలను నిలిపివేయాలని ఫిర్యాదు

**కలెక్టర్, డిపిఓ, డిఆర్‌లకు పట్టాదారుల వినతి**

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం సాదత్‌అలీగూడలో తమ భూమిలో అక్రమంగా లేఔట్ చేసి ప్లాట్లు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టాదారులు బింగి మల్లేశ్, సురేశ్, గవస్కార్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, బుర్ర సరిత, బైరగోని శశికళలు మేడ్చల్ జిల్లా కలెక్టర్, డీపీఓ, జిల్లా రిజిస్ట్రార్‌లకు ఫిర్యాదు చేశారు. కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సాదత్‌అలీగూడ సర్వేనంబర్ 715 లోని 2-10 ఎకరాల భూమికి సంబంధించి బింగి యాదమ్మ అసలు యాజమాని అని తెలిపారు. బింగి యాదమ్మకు చెందిన ఈభూమికి చట్టపరంగా తాము వారసులమని యాదమ్మ సర్వేనంబర్ 715లో 1997లో ఎం.క్రిష్ణగౌడ్‌కు (డాక్యుమెంట్ 2/1997 బుక్-4) ద్వారా 20 గుంటల భూమిని జీపీఏ చేసిందని తెలిపారు. 1997లో యాదమ్మ (డాక్యుమెంట్ 3180/1997) ద్వారా వై.అంజమ్మకు 25 గుంటల భూమిని విక్రయించిందని తెలిపారు. జీపీఏ హోల్డర్ ఎం.క్రిష్ణగౌడ్, వై.అంజమ్మలు కలిసి సర్వేనంబర్ 715/ఈలో 2-10 ఎకరాలలో గ్రామపంచాయతీ లేఔట్ చేసి ప్లాట్లు విక్రయించారని, 2002 ఏప్రిల్ 28న బింగి యాదమ్మ చనిపోయిందని తెలిపారు. బింగి యాదమ్మ చనిపోయినప్పటికి జీపీఏ హోల్టర్స్ ఎం.క్రిష్ణగౌడ్, వై.అంజమ్మలు అనధికారికంగా ప్లాట్ నంబర్లు 183, 186, 190, 192, 160లను విక్రయించారని తెలిపారు. అసలు యాజమాని యాదమ్మ చనిపోయినప్పటికి ఏలాంటి హక్కులు లేకున్నా చట్ట వ్యతిరేకంగా స్థలాలు అమ్మారని వారిద్దరు భూమిలో మిగిలిన ప్లాట్లను కూడా అమ్మాలని ప్రయత్నిస్తున్నారని వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పట్టాదారులు కోరారు.

## వృత్తిపరమైన అభివృద్ధికి ప్రోత్సాహం: నీలిమ

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో సీఈఓ సూర్యదేవర నీలిమతో ఫైర్‌సైడ్ చాట్ నిర్వహించారు. ఏయూ మేనేజ్‌మెంట్ 'ఇన్‌స్పైరింగ్ ఎక్సలెన్స్' పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈఓ నీలిమతో ఎస్ఓఎం విభాగాధిపతి డాక్టర్ విష్ణువందన వేమూరి చాట్ నిర్వహించారు. సీఈఓ వ్యక్తిగత జీవితం, నాయకత్వశైలి, అభివృద్ధి, వివిధ కోణాల్లో విజయం సాధించడం ఎలా అనే ప్రశ్నలకు సమాధానాలు పొందారు. ఆమె తన జీవన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లను, వాటిన అధిగమించడానికి అనుసరించిన వ్యూహాలను చర్చించి, స్థితిస్థాపకత, అనుకూలత ప్రాముఖ్యతలను తెలియజేశారు.

**సమస్యలను అధిగమించి ముందుకు సాగాలి..**

సమస్యలను అధిగమించి ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని ఎల్‌టిఐ మైండ్‌ట్రీ అసోసియేట్ డైరక్టర్ త్రివేణి బొంతు అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసి త్రివేని మాట్లాడుతూ ఇన్పైర్ ఇంక్లూజన్‌పై వివరిస్తూ జీవితంలో సమస్యలను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర ్శన ఆకట్టుకున్నది. ఈసందర్భంగా పలువురిని శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, సీఈఓ ఎస్.నీలిమ, మహిళా సంక్షేమ కమిటీ కన్వీనర్ డాక్టర్ డి.శిరీష, కోకన్వీనర్ డాక్టర్ పి.సరిత, స్వప్నగౌడ్, పలు విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌లో మహిళా దినోత్సవం



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేక్ కట్ చేస్తున్న మహిళా సిబ్బంది, పాల్గొన్న సీఐ సైదులు

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదులు మహిళా కానిస్టేబుళ్ల చేత కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసుశాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది విధి నిర్వహణలో ధైర్యంగా ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా ముందుకు దూసుకువెళ్తున్నారని ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని సీఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఐలు శ్రీకాంత్, రామునాయక్, ఎఎస్ఐ, హెచ్‌సీ, పీసీలు పాల్గొని మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ఎన్ఆర్‌జిఐలో ఘనంగా మహిళా దినోత్సవం



**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎన్ఆర్‌జి మహిళా సెల్ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా లియో సంస్థ సీఈఓ దుర్గాపద్మలత విచ్చేసి మాట్లాడారు. స్పూర్తిదాయకమైన అనుభవాలతో ఆమె వీక్షకులను చైతన్యపరిచారు. ఈసందర్భంగా దుర్గాపద్మలతను డైరక్టర్ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ సీవి.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తమ సంస్థలోని మహి ళా ఉద్యోగులు సాధించిన విజయాలను వివరించారు. అకాడమిక్ టాపర్స్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వివిధ పాఠశాలల డీన్లు, మహిళా విభాగం కన్వీనర్లు, డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## హద్నూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**న్యాల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 5 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నధులతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించినట్లు కాం గ్రెస్ నాయకులు మీర్ రజియోద్దిన్ శకీల్, కిరణ్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దప్పూర్ మాణిక్‌రెడ్డి, పాదొడ్డి మల్లన్న, సామల రాచన్న, చాకలి మల్లన్న, చాకలి నరేష్‌లు తెలిపారు.

**నో వాట్స్ రియల్ ప్రచారాన్ని ప్రారంభించిన మెటా**

నేటి డిజిటల్ యుగంలో తప్పుడు సమాచారంతో పోరాడటం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించే ప్రయత్నంలో మెటానోవాట్స్ రియల్ అనే సమగ్ర భద్రతా ప్రచారాన్ని ప్రారంబించింది. డిజిటల్ బెస్ట్ ప్రాక్టీస్‌లను ప్రోత్సహించడం అందుబాటులో ఉన్న భద్రతా సాధాలను హైలైట్ చేయడం ద్వారా వాట్సాప్ ఇన్‌స్టాగ్రామ్‌లో తప్పుడు సమాచారాన్ని గుర్తించడం పరిష్కరించడంపై వినియోగదారు లకు అవగాహన కల్పించడం ఈ ప్రచారం లక్ష్యం,